పేదల పక్షపాతి 'చల్లా'ను ఆశీర్వదించండి


ఆత్మకూరు : చల్లా జ్యోతికి బొట్టు పెడుతున్న మహిళ


ఆత్మకూరు : వృద్ధురాలును ఓటు అభ్యర్థిస్తున్న చల్లా జ్యోతి

- ఇంటింటా ప్రచారంలో చల్లా జ్యోతి

ఆత్మకూరు: పేదల పక్షపాతి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా ధర్మారెడ్డిని ఆశీర్వదించాలని ఆయన సతీమణి చల్లా జ్యోతి కోరారు. మండల కేంద్రంలో శనివారం ఆమె ఇంటింటా ప్రచారం నిర్వహించగా మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికి వీర తిలకం దిద్దారు. గ్రామంలోని వృద్ధులను, వ్యాపారులను, ప్రజలను ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా చల్లా జ్యోతి మాట్లాడుతూ.. ప్రజల అభివృద్ధి, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని పరిపాలన కొనసాగిస్తున్న బీఆర్ఎస్ పార్టీను మరోసారి ఆశీర్వదించాలన్నారు. చల్లా ధర్మారెడ్డి గెలిస్తేనే పరకాల నియోజకవర్గంలో మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. గతంలో ఎన్నడూ లేని అభివృద్ధి ధర్మారెడ్డి హయాంలో పరకాల నియోజకవర్గంలో జరిగిందన్నారు. పూటకో మాట మార్చే నాయకుల మాటలను నమ్మి మోసపోవద్దని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు లేతాకుల సంజీవరెడ్డి, ప్రధానకార్యదర్శి బొల్లోజు కుమారస్వామి, వైస్ ఎంపీపీ రేవూరి సుధాకర్‌రెడ్డి, నాయకులు రవీందర్, కాంతాల కేశవరెడ్డి, దుంపల బుచ్చిరెడ్డి, ఆత్మకూరు పట్టణ అధ్యక్షుడు పాపని రవీందర్, ఉపసర్పంచ్ వంగాల స్వాతిభగవాన్‌రెడ్డి, నాయకులు బాషబోయిన పైడి, బాషబోయిన సాగర్, నత్తి సుధాకర్ , అంకూస్ పాల్గొన్నారు.

చల్లాను గెలిపించాలి

దామెర: నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేసిన ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని మరోసారి భారీ మెజారిటీతో గెలిపించాలని సర్పంచ్ గోగుల సత్యనారాయణరెడ్డి కోరారు. ఊరుగొండలో బీఆర్ఎస్ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డిని గెలిపించాలని కోరుతూ శనివారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ధర్మారెడ్డి చేసిన అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటువేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓట్లను అభ్యర్థించారు. గ్రామ అధ్యక్ష, కార్యదర్శులు కూనాటి సునీల్‌రెడ్డి, పొలెపాక సతీష్, ఉప సర్పంచ్ జన్ను విద్యాసాగర్, మాజీ సర్పంచ్‌లు జక్కుల రవి, మల్లాడి రాజిరెడ్డి, నాయకులు బొల్లు సమ్మిరెడ్డి, గోగుల వీరారెడ్డి, సిలువేరు నర్సయ్య, అక్కెళ్ల ప్రశాంత్, జన్ను విజయ్, వినయ్, తిప్పారపు సాంబయ్య, రమేష్, పైండ్ల శ్రీను, బానాల కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.


దామెర : ప్రచారం చేస్తున్న నాయకులు

నేడు 'చల్లా' ఇంటింటా ప్రచారం

పరకాల: పట్టణంలో ఆదివారం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు మడికొండ శ్రీను శనివారం తెలిపారు. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం ఉదయం 6గంటలకు 1,2,13 వార్డుల్లో, 8గంటలకు 12,14,1,15,22 వార్డుల్లో, సాయంత్రం 6గంటలకు రాజీపేట, రాత్రి 7గంటలకు సీతారాంపూర్‌లో ఎన్నికల ప్రచారంతో కర్నర్ మీటింగ్‌లో ప్రసంగించనున్నట్లు తెలిపారు.

హుజూరాబాద్‌ను సిద్దిపేటలా తీర్చిదిద్దుతా

- ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వండి
- బీఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి


గులాబీ కుండవాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న పాడి కౌశిక్‌రెడ్డి

హుజూరాబాద్: ఎమ్మెల్యేగా అవకాశమిస్తే రూ.వెయ్యి కోట్లతో హుజూరాబాద్‌ను సిద్దిపేటలా తీర్చిదిద్దుతానని బీఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. మండలంలోని పెద్ద పాపయ్యపల్లి, చిన్న పాపయ్యపల్లి, కాట్రపల్లి, దమ్మక్కపేట, ఇప్పల నర్సింగాపూర్ గ్రామాల్లో శనివారం ఎన్నికల ప్రచారం జరిగింది. ఈసందర్భంగా మాట్లాడుతూ... జమ్మికుంట ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కేసీఆర్ హుజూరాబాద్ అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారని, ప్రజలు గమనించి బీఆర్ఎస్‌కు అవకాశం కల్పించాలన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రైతులకు 24 గంటల ఉచిత కరెంటు, రైతుబంధు, రైతుబీమా పథకాలు అమలు చేస్తూ రైతుల గుండెల్లో గుడి కట్టుకున్న మహనీయుడు కేసీఆర్ అని, అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పార్టీ బృహత్తర మేనిఫెస్టోను ప్రకటించిందన్నారు. ఉపఎన్నికల సమయంలో సెంటిమెంట్ డైలాగులతో నియోజకవర్గంలో ఓట్లు వేయించుకొని కనీసం గెలిచిన తర్వాత రెండున్నరేళ్ల కాలంలో ఈటల ఒక్కసారైనా నియోజకవర్గానికి వచ్చి ప్రజల బాధలను పట్టించుకోలేదన్నారు. ఏడుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించినా ఈటల నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయలేకపోయారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ వద్దకు వెళ్లి హుజూరాబాద్ అభివృద్ధి కోసం రూ.1000 కోట్లు తీసుకువస్తానన్నారు.

కొంగుపట్టి అభ్యర్థించిన కౌశిక్‌రెడ్డి సతీమణి

హుజూరాబాద్ నియోజకవర్గంలో ఉంటూ ప్రజాసేవ చేసుకుంటున్నాం, మా కష్టాన్ని గుర్తించాలని, ఒక్కసారి అవకాశం ఇవ్వాలని కౌశిక్‌రెడ్డి సతీమణి శాలిని దండం పెడుతూ, కొంగుపట్టి అభ్యర్థించారు. గెలిచిన తర్వాత నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేయించే బాధ్యత తీసుకుంటామన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక

పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో వీణవంక మండలం కోర్కల్ గ్రామానికి చెందిన పలువురు బీజేపీ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. కౌశిక్‌రెడ్డి కుండవా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ బలోపేతం, విజయానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని కౌశిక్ రెడ్డి కోరారు. పార్టీలో చేరినవారిలో సుమారు 200 మంది ఉన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి, ఎంపీపీ ముసిపట్ల రేణుక తిరుపతిరెడ్డి, కోర్కల్ సర్పంచ్ మరిస్వామి, ఎంపీటీసీ సమ్మయ్య, గ్రామ అధ్యక్షుడు రాకేశ్, నరసింగపల్లి సర్పంచ్ కోమల్ రెడ్డి, నాయకులు తంబాల సమ్మయ్య, శంకర్, బాసుమియా, మునీర్, అంకుస్ తదితరులు ఉన్నారు.

విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలి

కమలాపూర్: నేటి విద్యార్థులు రాబోయే రోజుల్లో శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఎంఈఓ రాంకిషన్‌రాజు, పోలీస్ ఇన్‌స్పెక్టర్ బొలుమల్ల సంజీవ్ ఆకాంక్షించారు. మండల కేంద్రంలోని కేరళ మోడల్ స్కూల్‌లో శనివారం లీడ్ ఆధ్వర్యంలో స్కూల్ లీడ్ కాన్ఫరెన్స్ (ఎస్ఎల్‌సీ) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వైజ్ఞానిక ప్రదర్శనలో వారు ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ ఎగ్జిబిట్లను తిలకించి అభినందించారు. ప్రిన్సిపాల్ దేవేందర్‌రావు, ఉపాధ్యాయులు రాంబాబు, సతీష్, చిరంజీవి, కోటేశ్వర్, సుమలత, రమాదేవి, అఫ్రీన్, రజిత, కల్యాణి, సునీత, సోనియా, రమ్య, ధనలక్ష్మి పాల్గొన్నారు. అనంతరం టాకీస్ ఏరియా ప్రాథమిక పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించి విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించారు. ఇంటింటా చదువుల పంట అనే యాప్‌ను వారి సెల్‌ఫోన్‌లో రిజిష్టర్ చేశారు.


ఎగ్జిబిట్లను తిలకిస్తున్న ఎంఈఓ, సీఐ తదితరులు

పనిముట్లపై అవగాహన

ఎల్కతుర్తి: మండలంలోని ఆరెపల్లిలో స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ డీన్ భూపాల్‌రాజ్ ఆధ్వర్యంలో శనివారం గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా ఎస్ఆర్ విశ్వవిద్యాలయ విద్యార్థులు.. రైతులకు వ్యవసాయ పనిముట్లపై అవగాహన కల్పించారు. వ్యవసాయ పనిముట్లను ప్రదర్శిస్తూ వాటి ఉపయోగాలను వివరించారు. మారుతున్న వ్యవసాయ ఆధునీకీకరణకు అనుగుణంగా పనిముట్లను ఉపయోగించాలని సూచించారు. అధిక దిగుబడి సాధించాలని ఆకాంక్షించారు.

గులాబీ పురుగును నివారించాలి

ఎల్కతుర్తి: పత్తి పంటలో ఆశించిన గులాబీరంగు పురుగును నివారించాలని దక్షిణ ఆసియా జీవ సాంకేతిక కేంద్ర డైరెక్టర్ భగీరథ్ చౌదరి, సీనియర్ సైంటిస్టు వెంకట్రావ్ అన్నారు. మండలంలోని శాంతినగర్ గ్రామ సమీపంలో శనివారం జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రం, దక్షిణాసియా జీవ సాంకేతిక కేంద్రం సంయుక్తంగా చేపట్టిన పీబీనాట్ సాంకేతిక ఫలితాలపై రైతులకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గులాబీ రంగు పురుగును నియంత్రించేందుకు రైతులు పలు రకాల పురుగు మందులను వాడుతున్నారని, దీని వలన గులాబీ రంగు పరుగు నివారణ జరుగకపోగా, పురుగు ఉధృతి ఎక్కువ అవుతుందన్నారు. దీంతో పంట దిగుబడి రాకపోవడంతో పెట్టుబడి భారం అధికమవుతుందన్నారు. పీబీ క్నోట్స్ తీగలను కట్టడం వలన నాణ్యమైన దిగుబడి, పురుగు మందు వాడకం గణనీయంగా తగ్గుతుందన్నారు. రైతులు వ్యవసాయశాఖ అధికారుల సలహాలు, సూచనలు పాటించాలన్నారు. కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త శ్రీనివాస్‌రెడ్డి, ఏఈఓ తిరుపతి, రఘుపతిరెడ్డి, రామచంద్రారావు, భరద్వాజ్ రైతులు పాల్గొన్నారు.

అసెంబ్లీలో ప్రజల గొంతు వినిపిస్తా..

- హుస్నాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి పొన్నం ప్రభాకర్


దప్పు కొడుతూ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న పొన్నం ప్రభాకర్

కోహెడరూరల్(హుస్నాబాద్): తనను గెలిపిస్తే అసెంబ్లీలో హుస్నాబాద్ గొంతు వినిపిస్తానని హుస్నాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి పొన్నం ప్రభాకర్ అన్నారు. మండలంలోని శనిగరం, గుండారెడ్డిపల్లె, తంగలపల్లి, కూరెల్ల, కొండేటిపల్లి గ్రామా ల్లో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానిక ఎమ్మెల్యే సతీష్‌కుమార్ పదేళ్లకాలం అసెంబ్లీలో సమస్యలపై ఎన్నిసార్లు మాట్లాడారని ప్రశ్నించారు. హుస్నాబాద్ ప్రజల కన్నీరు సీఎం నియోజకవర్గానికి సాగు నీళ్లగా మారాయని విమర్శించారు. ఏకకాలంలో రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్‌కే దక్కిందని కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా సీపీఐ కార్యదర్శి మంద పవన్, సామాజిక సేవకురాలు మంజులారెడ్డి, బస్వరాజు శంకర్, ధర్మయ్య, గోపి, జయరాజు, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

గౌరవెల్లి పూర్తి చేసి సాగు నీరు అందిస్తాం..

అక్కన్నపేట/హుస్నాబాద్‌రూరల్: గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తిస్థాయిలో పూర్తిచేసి రైతులకు సాగునీరు అందిస్తామని పొన్నం ప్రభాకర్ అన్నారు. మండలంలోని గోవర్ధనగిరిలో శుక్రవారం రాత్రి నిర్వహించిన ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. డిసెంబర్ 9న ఇందిరమ్మ రాజ్యం వస్తుందని, బైబై కేసీఆర్ అని ప్రజలు చెబుతున్నారన్నారు. గోవర్ధనగిరిని హు స్నాబాద్‌లో విలీనం చేస్తామని హామీ ఇచ్చారు. మండలంలోని పలు గ్రామాల్లో శనివారం కాంగ్రెస్ నాయకులు పొన్నంకు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అలాగే హుస్నాబాద్ మండలంలోని పొట్లపల్లిలో మాజీ ఎంపీటీసీ వెంకటస్వామి ఆధ్వర్యంలో నాయకులు ప్రచారం నిర్వహించారు. ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న పొన్నం ప్రభాకర్

బీజేపీతోనే ఉచిత విద్య, వైద్యం


భూపాలపల్లి రూరల్: ఓట్లు అభ్యర్థిస్తున్న చందుపట్ల కీర్తిరెడ్డి


శాయంపేట: మాందారిపేటలో మాట్లాడుతున్న కీర్తిరెడ్డి

- బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డి

శాయంపేట : రాష్ట్రంలో ఉచిత విద్య, వైద్యం అందించడం బీజేపీతోనే సాధ్యమవుతుందని భూపాలపల్లి నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డి అన్నారు. మండలంలోని కొత్తగట్టు సింగారం, మాందారిపేట, నర్సింహులపల్లి, గట్లకానిపర్తి గ్రామాల్లో శనివారం బీజేపీ భరోసా యాత్రలో భాగంగా ఆమె ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కీర్తిరెడ్డి మాట్లాడుతూ.. భూపాలపల్లి నియోజకవర్గం నుంచి తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మొగిలి, అసెంబ్లీ కోకన్వీనర్ రవికిరణ్, మండల అధ్యక్షుడు రమేష్, ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, తహరాపూర్ సర్పంచ్ మౌనిక, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కమలం గుర్తుకు ఓటేసి గెలిపించాలి

భూపాలపల్లి రూరల్: కమలం గుర్తుకు ఓటేసి గెలిపించాలని, నిజాయితీగా ఎలాంటి అవినీతి లేకుండా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డి అన్నారు. శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా భూపాలపల్లి పట్టణంలోని యాదవ కాలనీలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరించారు. ఈ సందర్భంగా కీర్తిరెడ్డి మాట్లాడారు. ఎమ్మెల్యే అయిన తర్వాత సింగరేణి కార్మికులకు ఇన్‌కం టాక్స్‌లో కట్ అయిన డబ్బులని వాపస్ ఇప్పించడానికి కృషి చేస్తానన్నారు. భూపాలపల్లి జిల్లాకేంద్రానికి ఇంజనీరింగ్, మైనింగ్ కళాశాలతో పాటు రైతులకు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్, రైల్వే కనెక్టివిటీని తెప్పిస్తామని కీర్తిరెడ్డి హామీచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

గెలిపిస్తే అభివృద్ధి చేస్తా..

రేగొండ: మీ ఇంటి ఆడబిడ్డగా ఆదరించి గెలిపిస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని చిన్నకోడెపాక, బాలయ్యపల్లి, విజ్జయ్యపల్లి, రాజక్కపల్లి గ్రామాలలో బీజేపీ మండల అధ్యక్షుడు దాసరి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూపాలపల్లి నియోజకవర్గం ఏర్పడిన నాటి నుంచి ఎమ్మెల్యేగా పురుషులనే గెలిపించారని, ఒకసారి తనను గెలిపిస్తే మహిళల అభ్యున్నతికి కృషి చేస్తానని తెలిపారు. బీజేపీ ప్రభుత్వంలో రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తామన్నారు. సర్పంచ్‌లు నిశిధర్‌రెడ్డి, ప్రసాద్‌రావు, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు సర్వోత్తమరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి రాజు, మల్లేష్ పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యంపై రెడ్‌క్రాస్ ప్రత్యేక దృష్టి


వైద్య శిబిరం నిర్వహిస్తున్న రెడ్‌క్రాస్ ప్రతినిధులు

దామెర: ప్రజలు ఆరోగ్యంపై రెడ్‌క్రాస్ సొసైటీ ప్రత్యేక దృష్టి వహిస్తుందని రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ విజయ్‌చందర్‌రెడ్డి అన్నారు. ల్యాదెళ్లలో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రెడ్‌క్రాస్ మొబైల్ కేర్ యూనిట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. 60 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు ఇంటి వద్దనే వైద్య సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తులు ప్రతినెల వైద్య పరీక్షలు చేయించి వైద్యుల సలహాలు పాటించాలని సూచించారు. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా వివిధ మండలాల్లో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రెడ్‌క్రాస్ అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రెడ్‌క్రాస్ కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, డాక్టర్లు కిషన్‌రావు, మదన్ మోహన్‌రావు, సిబ్బంది శివకుమార్, గంగాధర్, పవన్, రమేష్, శ్రీకాంత్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

కేసీఆర్‌తోనే జిల్లాల ఏర్పాటు


భూపాలపల్లి అర్బన్: సుభాష్‌కాలనీలో ప్రచారం చేస్తున్న నాయకులు


శాయంపేట: ఓట్లు అభ్యర్థిస్తున్న గండ్ర జ్యోతి

- మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి

భూపాలపల్లి అర్బన్: ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటి సీఎంగా కేసీఆర్ అయిన తరువాతనే చిన్న జిల్లాలు ఏర్పడినట్లు శాసన సభ మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం భూపాలపల్లి పట్టణంలోని సుభాష్‌కాలనీ, రాంనగర్ కాలనీల్లో ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డితో కలిసి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిరికొండ మధుసూదనచారి మాట్లాడుతూ.. నాడు కుగ్రామంగా ఉన్న భూపాలపల్లి నేడు జిల్లా కేంద్రగా మారి దినదిన అభివృద్ధి చెందడానికి ప్రధాన కారణం సీఎం కేసీఆరే అన్నారు. చిన్న జిల్లాలు ఏర్పాటు చేసి పరిపాలన సౌలభ్యం చేశాడన్నారు. గత 10 ఏళ్లుగా భూపాలపల్లి పట్టణంతో పాటు నియోజకవర్గంలో వేల కోట్ల రూపాయాలతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. ప్రజలకు ఆగం చేసే పార్టీలను గెలిపిస్తే నష్టం జరుగుతుందన్నారు. భూపాలపల్లి అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందాలంటే గండ్ర వెంకటరమణారెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి బస్వారాజు సారయ్య, గ్రంథాలయ కమిటీ చైర్మన్ బుర్ర రమేష్, నాయకులు జనార్ధన్, హరిష్‌రెడ్డి, కుమార్‌రెడ్డి, రాజబాబు, తిరుపతమ్మ పాల్గొన్నారు.

శాయంపేట: రైతుల సంక్షేమమే కేసీఆర్ ధ్యేయమని వరంగల్ జెడ్పీ చైర్‌పర్సన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి అన్నారు. మండలంలోని సాదోనిపల్లి, రాజుపల్లి, కాట్రపల్లి, నూర్జహాన్‌పల్లి, నేరేడుపల్లి, అప్పయ్యపల్లి, ప్రగతిసింగారం గ్రామాల్లో శనివారం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి గెలుపు కోరుతూ ఆమె ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గండ్ర జ్యోతి మాట్లాడుతూ.. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు నిరంతరం కొనసాగాలంటే కేసీఆర్ ప్రభుత్వాన్ని గెలిపించుకోవాలన్నారు. కాంగ్రెస్, బీజేపీలు అధికారంలోకి వస్తే అభివృద్ధి కుంటుపడుతుందని, మాయమాటలకు మోసపోవద్దని అన్నారు. బీఆర్ఎస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ రాంశెట్టి లతాలక్ష్మారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ వంగాల నారాయణరెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రం అశోక్, మండల అధ్యక్షుడు గంగుల మనోహర్‌రెడ్డి, పరకాల ఏఎంసీ వైస్ చైర్మన్ మారెపల్లి నందం, సర్పంచ్‌లు మమతసంపత్, లావణ్యరాజు, వనమ్మవీరస్వామి, మాజీ భాయివెంకట్రాంనాయక్, రాజేష్, సంజీవరావు, సుమలతరమణారెడ్డి, ఎంపీటీసీ ఉమారఘుసింగ్, ఉపసర్పంచ్ సుమన్ పాల్గొన్నారు.

ఇంటింటా ప్రచారం

మొగుళ్లపల్లి: మండలంలోని పర్లపల్లి గ్రామంలో గండ్ర వెంకటరమణారెడ్డి కోడలు గండ్ర వైశాలిరెడ్డి, ప్రియాంకరెడ్డి శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. సంక్షేమ పథకాలు అమలు చేయాలంటే మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన గండ్ర వెంకటరమణారెడ్డిని మళ్లీ ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బల్గూరి తిరుపతిరావు, ఎంపీపీ యార సుజాతసంజీవరెడ్డి, సర్పంచ్ జోరుక ప్రేమలత, జెడ్పీటీసీ జోరుక సదయ్య, చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్, వైస్ ఎంపీపీ పోల్నేని రాజేశ్వర్‌రావు, మోటె ధర్మారావు, కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


మొగుళ్లపల్లి: పర్లపల్లిలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న గండ్ర వైశాలిరెడ్డి, ప్రియాంకరెడ్డి


రేగొండ: కరపత్రాలు పంచుతున్న నాయకులు

గండ్రను భారీ మెజారిటీతో గెలిపించాలి

రేగొండ: రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని బీఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు భిక్షపతి అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ సంక్షేమం, అభివృద్ధితో తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో దేశంలో ముందు వరుసలో నిలిపారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సుమలత భిక్షపతి, జిల్లా నాయకులు మోడెం ఉమేష్ గౌడ్, నాయకులు పాపిరెడ్డి, అశోక్ రెడ్డి, తిరుపతి, నరేష్, అంజి, శ్రీకాంత్, అక్బర్, లింగారెడ్డి, చంద్రారెడ్డి, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు మేలు

- కాంగ్రెస్ అభ్యర్థి వొడితెల ప్రణవ్

హుజూరాబాద్/హుజూరాబాద్‌రూరల్/జమ్మికుంట/కమలాపూర్: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అన్ని వర్గాలకు మేలు జరుగుతుందని, బీఆర్ఎస్, బీజేపీలను నమ్మితే అంతే సంగతులని హుజూరాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి వొడితెలప్రణవ్ అన్నారు. హుజూరాబాద్‌రూరల్ మండలంపోతిరెడ్డిపేట, వెంకట్రావ్‌పల్లి, సిర్సపల్లి, రాంపూర్, జూపాక, బోత్తలపల్లి గ్రామాల్లో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అధి కారంలోకి వచ్చిన వందరోజుల్లోనే హామీలు అమలు చేస్తామన్నారు. రూ. వెయ్యికోట్లతో హుజూరాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానంటున్న ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ అభ్యర్థిని ఎవరు ఆపారని ప్రశ్నించారు. రెండు దశాబ్దాలుగా గెలిచిన ఈటల రాజేందర్ చేసిన అభివృద్ధి ప్రజలకు తెలియజేయాలన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

సింగాపూర్ గ్రామంలోని వొడితెల ప్రణవ్‌నివాస గృహంలో ఆయా మండలాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, యువకులు కాంగ్రెస్‌లో చేరారు. ప్రణవ్ కుండవాలు కప్పి ఆహ్వానించారు. మండల అధ్యక్షుడు కిరణ్, నాయకులు, తదితరులు ఉన్నారు.

బీజేపీ, బీఆర్ఎస్‌ది లోపాయికార ఒప్పందం

బీఆర్ఎస్, బీజేపీ లోపాయికార ఒప్పందంతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యుడు పత్తి కృష్ణారెడ్డి అన్నారు. హుజూరాబాద్ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో శనివారం మాట్లాడారు. వీణవంక మండల అధ్యక్షుడు ఎండీ సాహెబ్ హుస్సేన్, వీణవంక మండల్ కిసాన్ సెల్ అధ్యక్షుడు చదువు జయపాల్ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎదునూరి పైడి కుమార్, నాయకులు జున్నోతుల మధుకర్, చింతల హరీశ్, ఎండీ అఫ్సర్, ఇల్లందకుంట మండల మహిళా అధ్యక్షురాలు కోడం రజిత ఉన్నారు.


పోతిరెడ్డిపేటలో మాట్లాడుతున్న వొడితెల ప్రణవ్


కమలాపూర్: కన్నూరులో..

ఆరు గ్యారంటీలపై ప్రచారం

జమ్మికుంట పట్టణంలోని ఎనిమిదో వార్డులో కాంగ్రెస్ ఆరు గ్యారంటీలపై నాయకులు ప్రచారం నిర్వహించారు. మారుతినగర్‌లోని శ్రీపంచముఖ హనుమాన్ దేవాలయంలో గ్యారంటీ కార్డులతోపాటు వొడితెల ప్రణవ్ గెలవాలని ప్రత్యేక పూజలు చేశారు.

సబ్బండ వర్గాలకు న్యాయం

సబ్బండ వర్గాలకు కాంగ్రెస్ పార్టీతోనే న్యాయం జరుగుతుందని వొడితెల ప్రణవ్ అన్నారు. కమలాపూర్ మండలంలోని గుండేడు, కొత్తపల్లి, కన్నూరు, రాములపల్లి, భీంపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో సిద్ధించిన రాష్ట్రం.. కల్వకుంట్ల కుటుంబం చేతిలో బందీ అయ్యిందన్నారు. మాయమాటతో మరోసారి మోసం చేయాలని చూస్తుందని, ప్రజలు అప్రమత్తంగా ఓటుతో బుద్ధి చెప్పాలని కోరారు.గజ్వేల్‌కు వెళ్లి గజ్వేల్ ముద్దు బిడ్డనని చె బుతున్నారని, హుజూరాబాద్ బిడ్డనా, గజ్వేల్ బిడ్డనా ప్రజలు ఆలోచించాలన్నారు.